క్లుప్తంగా

బ్రిటీషులను ఎదిరించిన పాలేగాడు నరసింహారెడ్డి



ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

నందికొట్కూరు: బ్రిటీషుల దోపిడీని ఎదిరించిన పాలేగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని సాయిరాం విద్యా సంస్థల అధినేత సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నరసింహారెడ్డి జయంతి సందర్భంగా పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ వీరం మురళీధర్‌రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు జయరాంరెడ్డి, మోహన్‌రావు, రామేశ్వరెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, కాంతారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ పెళ్లి కానుక పేదలకు వరం



వైఎస్సార్ కల్యామస్తు చెక్కులను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి

నందికొట్కూరు: వైఎస్సార్ పెళ్లి కానుక పేదలకు వరంలా మారిందని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని వైఎస్సార్ పెళ్లి కానుక చెక్కులను మున్సిపల్ చైర్మన్, కమిషనర్ కిషోర్, కౌన్సిలర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణమస్తు పథకం కింద పట్టణంలో రూ, 11. 50 లక్షలు 12 మందికి ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషోర్, కౌన్సిలర్లు సురుఏష్, చిన్న రాజు, అశోక్, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆర్ట్ శ్రీను, కురవ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

జూపాడుబంగ్లా: సస్యరక్షణ చర్యలతో వరి, మినుము పంటలతో దిగుబడులు మెండుగా సాధించవచ్చునని ఆత్మ బీటీఎం ఉమామహేశ్వరి, ఏఓ కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని తరిగోపుల గ్రామాల్లో వరి, మినుము పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. మినుము పంటలో చీడ,పీడలు వ్యాపించినప్పుడు మాత్రమే రైతులు తగిన మోతాదులో రసాయనిక మందులను పంటపై పిచికారీ చేసుకోవాలన్నారు. పంటలో పురుగులు వ్యాపించకుండా తెలుపు, పసుపు, నీలం రంగు జిగురు అట్టలను పంటకన్న అడుగు ఎత్తులో ఏర్పాటు చేసుకోవాలన్నారు. తద్వారా పంటలో పురుగుల వ్యాప్తిని నివారించవచ్చునన్నారు. ఎలుకల నివారణకు గాను బ్రోమాడియోలోన్ మందును నూకలు, తవుడు, బియ్యంలో కలుపుకొని వరి గట్లలో, ఎలుకల కలుగుల వద్ద వేసుకోవటం వల్ల వాటిని తిని ఎలుకలు మృతిచెంది వాటి బెడదతగ్గుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ పుల్లయ్యయాదవ్, రైతుభరోసా కేంద్రాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



సభకు హాజరైన అశేష జనం



ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, శిల్పా కార్తీక్ రెడ్డి



ఆత్మకూరు గౌడ్ సెంటర్‌లో భవనం పైనుంచి సభను వీక్షిస్తున్న ప్రజలు

ఆత్మకూరు జనసంద్రం

దారులన్నీ ఆత్మకూరు వైపు అన్నట్లు జనం తరలివచ్చి సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు నీరాజనం పట్టారు. పట్టణంలోని గౌడ్ సెంటర్ జన ప్రవాహాన్ని తలపించింది. పార్టీ జెండాలు రెపరెపలాడగా.. జగనన్న నినాదం మిన్నంటింది. మంత్రులు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు వివరిస్తుండగా ప్రజలు కరతాళ ధ్వనులతో హర్షం వ్యక్తం చేశారు. **– ఆత్మకూరు**



గిరిజన సంప్రదాయ నృత్యంతో కళాకారులు



క్రేన్ సహకారంతో గజమాలను తీసుకొస్తున్న దృశ్యం



స్మృతివనం వద్ద నిర్వహించిన చర్చావేదికలో మాట్లాడుతున్న ఎథిక్స్ కమిటీ చైర్మన్ శిల్పా చక్రపాణిరెడ్డి



సదస్సుకు హాజరైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు

మైనార్టీల పక్షపాతి సీఎం జగన్

● డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా



మిద్దెపై నుంచి నేతల ప్రసంగాన్ని ఆసక్తిగా వింటున్న స్థానికులు

మహానంది: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మైనార్టీల పక్షపాతి అని డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా అన్నారు. వెనుకబడిన వర్గాల వారితో పాటు ముస్లిం మైనార్టీలకు పదవులు ఇచ్చి గౌరవించారన్నారు. సామాజిక సాధికార యాత్రలో భాగంగా స్మృతివనం వద్ద శుక్రవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో చర్చావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. అర్హత ఉంటే చాలు ముస్లింలు అందరికీ షాదీతోఫా పథకం అందుతుందున్నారు. ఎవరైనా నిబంధనల పేరుతో ఇవ్వని పక్షంలో తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ముస్లింలకు ఐదు శాతం రిజర్వేషన్ ఇవ్వాలని సీఎం వైఎస్ జగన్ సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంటే కొందరు కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారన్నారు. రానున్న రోజుల్లో ముస్లింల అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మంత్రి ఆదిమూలపు సురేష్, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీలు ఇసాక్ బాషా, పోతుల సునీత, ఎమ్మెల్యేలు తొగూరు ఆర్థర్, హఫీజ్‌ఖాన్, మాజీ ఎంపీ బుట్టా రేణుక, కర్నూలు మేయర్ బీవై రామయ్య తదితరులు పాల్గొన్నారు.

● ఎథిక్స్ కమిటీ చైర్మన్, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ.. రైతులకు అన్ని సౌకర్యాలను గ్రామస్థాయిలోనే కల్పించాలన్న ఉద్దేశంతో ఆర్బీకేలను ఏర్పాటు చేశారన్నారు. గిరిజనుల ఆర్ఎఫ్ఆర్ భూములకు పత్రాలు ఇచ్చి ప్రభుత్వ పథకాలను అందేలా చర్యలు తీసుకున్నామన్నారు. మహానంది, పెచ్చెరువు గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. శ్రీశైలం దేవస్థానం పరిధిలోని 5,300 ఎకరాల భూములను హైపవర్ కమిటీ ద్వారా దేవస్థానానికి చెందేలా చేసిన ఘనత తమదేనన్నారు. వెదుర్ల ఉత్పత్తుల విక్రయాలకు, వెదుర్ల పెంపకానికి అనుమతి తీసుకొచ్చేందుకు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితో పాటు అసెంబ్లీలో చర్చిస్తామన్నారు. మేదరులు తయారు చేసుకున్న ఉత్పత్తులకు అనుమతులు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామల్లో అంత్యక్రియల పనులు చేస్తున్న ఎస్సీ మాలలకు పింఛన్ సౌకర్యం కల్పించేందుకు సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్తానన్నారు.

జగనన్నతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

ఆత్మకూరురూరల్: నిరుపేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరిన్ని సార్లు ముఖ్యమంత్రి కావాల్సిందేనని మంత్రి కారుమూరు నాగేశ్వరరావు స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన వైఎస్సార్ స్మృతివనంలో విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వినూత్నమైన సంక్షేమ పథకాల ద్వారా నిరుపేదల ఇళ్లలో దేవుడుగా నిలిచారన్నారు. విదేశీ విద్య, విద్యా దీవెన, వసతి దీవెన, అమ్మ ఒడి లాంటి పథకాలతో పేదలకు ఉన్నత చదువులు కొనసాగుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు దొంగ జబ్బులను సాకుగా చూపి బెయిల్ పొందారన్నారు. అవినీతి కేసులో జైలుకు వెళ్లిన ఆయన ఆ కేసు నుంచి నిర్దోషిగా విడుదల కాలేదన్నారు. కేవలం బెయిల్ మాత్రమే వచ్చిందనే విషయాన్ని మరిచి తెలుగు దేశం కార్యకర్తలు, నాయకులు సత్యమే గెలిచిందని జబ్బలు చరుచుకుంటున్నారన్నారు.

సభకు తరలిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

శ్రీశైలంటెంపుల్/మహానంది: ఆత్మకూరులో శుక్రవారం జరిగిన సామాజిక సాధికారత యాత్రకు శ్రీశైలం నుంచి భారీగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు తరలివెళ్లారు. మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎంఏ.రజాక్ ఆధ్వర్యంలో పలు వాహనాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా ఆత్మకూరుకు చేరుకున్నారు. మహానంది మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కొమ్మా మహేశ్వరరెడ్డి, బండి ఆత్మకూరు మండల అధ్యక్షుడు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బారెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు అన్ని గ్రామాల నుంచి ఆయా నాయకుల ఆధ్వర్యంలో ఆత్మకూరుకు భారీగా వెళ్లారు.



నృత్యం చేస్తున్న కళాకారులు

బుడ్డా .. ఇది నీ అడ్డా కాదు

● శిల్పా కార్తీక్ రెడ్డి

ఆత్మకూరు: 'బుడ్డా ఇది నీ అడ్డాకాదు, మా అడ్డా. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పే నిదర్శనం' అని శిల్పాకార్తీక్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శిల్పా కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ప్రజాదరణ లేక నోటికి వచ్చిన విధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డిని విమర్శించే స్థాయి నారా లోకేష్‌కే లేదన్నారు. చంద్రబాబు అరెస్ట్ అయితే లోకేష్ యాత్ర నిలిపి ఢిల్లీకి పారిపోయాడని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఎన్నో అభివృద్ధి పథకాలు అమలు చేశారని, అవి పేదలకు మాత్రమే తెలుసునన్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో తన తండ్రి గడప గడపకు తిరుగుతుంటే ప్రజల నుంచే వచ్చే స్పందన అపూర్వమన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్‌సీపీకి భారీ మెజార్టీ కట్టబెడుతారన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్ రెడ్డి అని ఆత్మకూరు మౌలానా జెబీవుల్లా పేర్కొన్నారు. పట్టణంలోని గౌడ్‌సెంటర్‌లో జరిగిన సామాజిక సాధికార యాత్రలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యమంత్రి వైజగన్‌మోహన్‌రెడ్డి సముచిత స్థానం కల్పించారన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డిమైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించడంతో ఎంతో మంది ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ శ్రీశైలం నియోజవర్గం నాయకులు శిల్పా భువనేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల అధ్యక్షులు సయ్యద్‌మీర్, అంబాల ప్రభాకర్‌రెడ్డి, రాజమోహన్‌రెడ్డి, ఎమ్ఎ రజాక్, శ్రీనివాసరెడ్డి, మహేశ్వరరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియా మారూఫ్, ఎంపీపీ తిరుపాలమ్మ, జెడ్పీటీసీలు శివశంకర్‌రెడ్డి, వెలుగోడు ఎంపీపీ లాలం రమేష్, సుల్తాన్, సులేమాన్, విజయచౌదరి, పువ్వాడ భాస్కర్, వెంకటసుబ్బయ్య, ఇలియాజ్, రామ్మోహన్, వెంకటస్వామి గౌడ్, మునీర్‌బాషా, బైరాపురం షేక్‌మహబూబ్‌బాషా, ద్రోణారెడ్డి పాల్గొన్నారు.

విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన సీఎం జగన్

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు పెద్దపీట వేశారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లోని పాఠశాలలను నాడు-నేడు పథకంతో రూపురేఖలు మార్చారు. బడి ఎరగని పిల్లలను బడిబాట పట్టిస్తూ కార్పొరేట్‌స్థాయి విద్యను అందిస్తున్నారు. అమ్మఒడి, విద్యాదీవెన తదితర పథకాలను అందిస్తూ తల్లిదండ్రులకు ఆర్థికభారం లేకుండా చేశారు. రాష్ట్రాభివృద్ధికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారో శ్రీశైలం నియోజవర్గానికి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అంతేస్థాయిలో చేస్తున్నారు. **–బలరామ నాయక్, అడ్వకేట్ ఆత్మకూరు**

ముస్లింలకు పెద్దపీట

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింలకు పెద్దపీట వేశారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా, డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీలుగా అవకాశం కల్పించారు. ప్రజాసంకల్ప యాత్రలో తెలుసుకున్న ప్రతి కష్టాన్ని నెరవేర్చి చరిత్రలో నిలిచిపోయారు. వచ్చే ఎన్నికల్లో ముస్లిం మైనార్టీ సోదరులు మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలి. **–సయ్యద్‌మీర్, వైఎస్సార్‌సీపీ ఆత్మకూరు పట్టణ అధ్యక్షుడు**

పేదలకు గౌరవం

నాడు-నేడు పథకం ద్వారా ఆసుపత్రులను అభివృద్ధి చేస్తూ పేదలకు కార్పొరేట్‌స్థాయి వైద్యం అందిస్తున్నారు. ఆత్మకూరు, వెలుగోడు ఆసుపత్రుల రూపురేఖలు మారిపోయాయి. విద్య, వైద్యానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లోనే జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఏడు రకాల వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులను ఉచితంగా అందజేసిన ఘనత సీఎంకే దక్కింది. **–డాక్టర్ రాజశేఖరరెడ్డి, ఆత్మకూరు**



నెహ్రూనగర్‌లో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యురాలు పుల్యాల దివ్య



నందికొట్కూరులో ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరిస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్, నాయకులు



తూడిచెర్ల గ్రామంలోపర్యటిస్తున్న వైఎస్సార్సీపీ నాయకులు



రోళ్ల పాడులో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగరవేస్తున్న మండల నాయకులు

సంక్షేమ సారథి వెంటే నడుద్దాం

- ఊరూరా 'ఏపీ కి నీడ్స్ జగన్' కార్యక్రమం
- ఇంటింటికీ ప్రజా ప్రతినిధులు, అధికారులు వైఎస్సార్‌సీపీ నాయకులు
- సచివాలయాల్లో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డుల ఆవిష్కరణ



నాగటూరులో ..



ఎర్రమఠంలో...



రుద్రవరంలో ...

నందికొట్కూరు: భవిష్యత్ తరాలకు మంచి జరగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రి కావాల్సి అవశకృత ఎంతో ఉందని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 2వ సచివాలయం పరిధిలో 2, 21, 24వ వార్డులో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి' అనే కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ అధికారులు, పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వంలో చేకూరిన లబ్ధిని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషోర్, కౌన్సిలర్లు లక్ష్మీదేవి, చాంద్‌బాషా, అబ్దుల్ రవూఫ్, హామీద్, కో ఆప్షన్ సభ్యులు గఫార్, జేసీఎస్ కన్వీనర్ అబుబక్కర్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు మన్సూర్ వైఎస్సార్‌సీపీ నాయకులు ఉపేంద్రారెడ్డి, విజ్జి, జబ్బార్, శ్రీకాంత్, శివప్రసాద్, రాజు, ఆర్ట్‌శ్రీను, పీ. రమేష్, డీ. రమేష్, కిరణ్‌కుమార్ రెడ్డి, రహంతుల్లా, రీయాజ్, మహమ్మద్, కాశీం పాల్గొన్నారు.

నాగటూరులో..

నందికొట్కూరు రూరల్: నాగటూరు గ్రామంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు రవియాదవ్ అధ్యక్షతన పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో సంక్షేమ పథకాలకు సంబంధించిన బోర్డును ఆవిష్కరించి వైఎస్సార్‌సీపీ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి, సర్పంచ్ చెవుల సుజాత, వైఎస్ ఎంపీపీ పబ్బతి జ్యోతి, జేసీఎస్ కన్వీనర్ ఓంకార్‌రెడ్డి, ఎగ్జిక్యూటీవ్ మెంబర్ పబ్బతి రవి, ఎంపీటీసీలు చందమాల సురేష్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయం

మిడ్తూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని జెడ్పీటీసీ సభ్యుడు యుగంధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అలగనూరు గ్రామంలో వైనీడ్ ఏపీ జగన్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సంక్షేమ పథకాలకు సంబంధించిన బోర్డును ఆవిష్కరించి వైఎస్సార్‌సీపీ జెండాను ఎగరవేశారు. అనంతరం ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలను గురించి వివరించారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ, మండల కన్వీనర్ తువ్వాలోకేశ్వరరెడ్డి, సర్పంచ్‌లు క్రిష్ణవేణమ్మ, వెంకటరామిరెడ్డి, సొసైటీ చైర్మన్ నాగతులసీ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ జగనన్న పాలనను తెచ్చుకుందాం..

పగిడ్యాల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మళ్లీ జగనన్ననే ముఖ్యమంత్రిని చేసుకుందామని మండల జెడ్పీటీసీ పుల్యాల దివ్య, ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి, ఎంపీటీసీ మండ్ల చంద్రమోహన్ నాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని నెహ్రూనగర్ సచివాలయం 2 నందు ఎంపీడీఓ వెంకటరమణ ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ నాగేంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి వీరన్నయాదవ్, సచివాలయ కార్యదర్శి మల్లికార్జున, పార్టీ మండల కన్వీనర్ పుల్యాల నాగిరెడ్డి, పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ పాలూరు వెంకటేశ్వర్లు, మండ్ల పులేంద్రనాయుడు, చంద్రమోహన్ పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా పథకాల అమలు

కొత్తపల్లి: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని జెడ్పీటీసీ సభ్యుడు సోమల సుధాకర్‌రెడ్డి, నాగంపల్లి సొసైటీ చైర్మన్ గౌరు జనార్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎర్రమఠం గ్రామంలో సర్పంచు బాల ఎల్లయ్య, ఎంపీడీఓ మేరి అధ్యక్షతన పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్ రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ నాగలక్ష్మీరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటీవ్ మెంబర్ నాగ ఎల్లయ్య, కో-ఆప్టెడ్ మెంబర్ మహమ్మద్ గౌస్, శివపురం ఎంపీటీసీ పెరుమాళ్ల శివన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు నారాయణరెడ్డి, రహంతుల్లా, మొల్లబాషా తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ పాలనలో అభివృద్ధి పరుగులు

పాములపాడు: రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు రామలింగేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రుద్రవరం గ్రామంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని సర్పంచు రామస్వామి అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచులు మిట్టకందాల చింతల నారాయణ, తుమ్మలూరు వరప్రసాద్, మాజీ సర్పంచు బాలునాయక్, వైఎస్ఆర్‌సీపీ నాయకులు జబ్బార్, ఉశేన్,మహానందిరెడ్డి, రామక్రిష్ణ, ప్రభాకర్, శంకర్‌గౌడు, దరగయ్య పాల్గొన్నారు.

జగనన్నతోనే సామాజిక న్యాయం

జూపాడుబంగ్లా: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సామాజిక న్యాయం సాధ్యమని జెడ్పీటీసీ సభ్యుడు పోచా జగదీశ్వరరెడ్డి, జేసీఎస్ మండల అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సర్పంచ్ బాలమద్దిలేటి అన్నారు. శుక్రవారం తూడిచెర్ల గ్రామంలో మా నమ్మకం నువ్వేజగన్ - పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నూర్జహాన్, ఈఓపీఆర్డీ మధుమోహనచక్రవర్తి, ఉపసర్పంచ్ చెన్నారెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు దొడ్డాసుధాకర్, పద్మనాభయ్య, నరసింహయాదవ్, సత్యనారాయణశెట్టి, కోట్లగోపాల్‌రెడ్డి, చంద్రశేఖర్‌రాజు, సోమశేఖర్, సొసైటీ చైర్మన్ వెంకటరమణ పాల్గొన్నారు.

మంచినీటి సమస్యను పరిష్కరించండి

పాములపాడు: కొత్త బానకచెర్ల గ్రామంలో దళిత కాలనీలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు. వంద కుటుంబాలు ఉన్న కాలనీకి గతంలో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ సరఫరా సరిగా లేకపోవడంతో గ్రామానికి చెందిన ఓ దాత విద్యుత్ మోటారును విరాళంగా ఇచ్చారు. అయితే కొన్ని రోజులుగా నెలకొన్న అంతర్గత కలహాల కారణంగా విద్యుత్ మోటారును అక్కడి నుంచి తీసుకెళ్లడంతో మంచినీటి సమస్య ఏర్పడింది. ఐదు రోజులుగా నీరు లేక కాలనీ వాసులు అవస్థలు పడుతున్నారు. తమ సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు యువరాజు, నాగమ్మ, సంజమ్మ, జయమ్మ, సూర్యప్రకాష్, పుల్లంరాజు, మార్తెమ్మ తదితరులు కోరుతున్నారు. విషయంపై ఎంపీడీఓ గోపీకృష్ణను వివరణ కోరగా సమస్యను తెలుసుకుని చర్యలు తీసుకుంటామన్నారు.

నందీశ్వరుడికి పరోక్ష సేవ

శ్రీశైలం టెంపుల్: శ్రీశైల మహాక్షేత్రంలోని శ్రీస్వామిఅమ్మవార్ల ఆలయప్రాంగణంలోని శనగల బసవన్నగా పేరుపొందిన నందీశ్వరునికి శుక్రవారం త్రయోదశి సందర్భంగా పరోక్ష సేవను శాస్త్రోక్తంగా అర్చకులు విశేషపూజలను నిర్వహించారు. ఈ పరోక్ష సేవలో 65 మంది భక్తులు పాల్గొన్నారని అధికారులు తెలియజేశారు. ప్రదోషకాల సమయంలో నందీశ్వరునికి పంచామృతాలతో అభిషేకాది అర్చనలను నిర్వహించారు. అనంతరం నూతన వస్త్రసమర్పణ విశేషార్చనలను, నానపెట్టిన శనగలను ప్రత్యేక నైవేద్యాన్ని సమర్పించి కర్పూరనీరాజనాలు అర్పించారు.